www.aquaculturespectrum.com

సంపుటి 2 సంచిక 2 ఫిబ్రవరి 2019

# జల సేద్యం™

జలవ్యవసాయ మాస పత్రిక




## హుందాగా ప్రారంభమైన BRAQCON

పేజ్ 15

# హ్యాచరీలో ఉత్పత్తి చేసిన గ్రీన్ టైగర్‌ని రొయ్యను సముద్రంలో ఆ రొయ్యల మనుగడ కోసం చేసిన ర్యాంచింగ్

గ్రీన్ టైగర్ రొయ్య (*Penaeussemisulcatus*) స్థానికంగా ఫ్లవర్ ఐరల్/థాలైరల్ అని పిలిచే రొయ్య, గల్ఫ్‌లోని మన్నార్, పాల్క్ లలో కమర్షియల్ ఫిషరీస్ కోసం, మెకనైజ్డ్ బోట్‌లలో ట్రాల్ నెట్‌తో అక్కడ బాగా పట్టుకోవడం జరిగింది. సంవత్సరాల తరబడి గుడ్లు పెట్టేవాటిని, చిన్న పిల్లలను కూడా పట్టుకోవడం వలన, ఈ రొయ్య జాతి పూర్తిగా తగ్గిపోయింది. ఈ పరిస్థితిని మెరుగుపరచేందుకు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, మండపం కేంద్రం ఈ జాతి సీడ్ ఉత్పత్తిని చేసి, వాటిని సముద్రంలో ర్యాంచింగ్ చేసింది. దీని వలన సహజంగా పెరిగే రొయ్య జాతి తిరిగి ఉత్పాదనలోకి వెళ్ళే అవకాసం ఉంటుంది. ఈ చర్య వలన ఈ జాతి రొయ్య సంరక్షణ జరగడమే కాక, సహజంగా పెరిగే రొయ్యల స్టాక్ పెరుగుతుంది. 2017-18లో 1.7 మిలియన్ *Penaeussemisulcatus* విత్తనాలను సముద్రంలో మన్నార్, పాల్క్ బే గల్ఫ్‌లో వదిలిపెట్టడం జరిగింది. అలా చేయడం వలన రొయ్యల వేటలో ఎక్కువ లభిస్తున్నాయని అక్కడి మత్స్యకారులు అన్నారు.

జనవరి 31, 2019 న మొత్తం CMFRI షెల్‌ఫిష్ హ్యాచరీలో ఉత్పత్తి చేసిన 9 లక్షల Penaeussemisulcatus పిఎల్ 15-35 ని పాల్క్‌బే లోని సంగుమల్, ఒలైకుడాలో శ్రీ కె.మురళిధరన్, మెంబర్, ఇన్‌స్టిట్యూట్ మేనేజ్‌మెంట్ కమిటీ, ICAR-CMFRI సైంటిస్ట్ ఇన్‌ఛార్జ్, డా.ఆర్ జయకుమార్, ICAR-CMFRI మెరికల్చర్ డివిజనల్ సైంటిస్ట్‌లు, ఫిషర్‌మెన్ అసోసియేషన్ లీడర్స్, మత్స్యకారులు, రాష్ట్ర మత్స్య శాఖ అధికారులు సమక్షంలో సముద్రంలో వేసారు. ఒలైకాలనన్డు (బ్లూ స్విమ్మర్ (క్రాబ్) సీడ్స్ ని కూడా ఈ కార్యక్రమం కింద విడుదల చేయాలని కేంద్రం నిర్ణయించింది. కేంద్రం ఇప్పటివరకు 1.9 మిలియన్ రొయ్య సీడ్స్‌ని విడుదల చేసారు. ఇంకా 3 మిలియన్ సీడ్స్‌ని ఈ ఆర్థిక సంవత్సరం (2018-2019) లో విడుదల చేయనున్నారు.



డా.పి.ఎస్.బి.ఆర్ జేమ్స్, CMFRI మాజీ డైరెక్టర్ ప్రారంభిస్తున్న ఓపెన్ హౌస్ దృశ్యం. సైంటిస్ట్ ఇన్‌ఛార్జ్ డా.ఆర్.జయకుమార్ ని కూడా చిత్రంలో ఉన్నారు.

# 72వ సంస్థాపక దినోత్సవాన్ని జరుపుకున్న CMFRI మండపం

CMFRI మండపం రీజినల్ కేంద్రంలో CMFRI 72వ సంస్థాపక దినోత్సవాన్ని ఫిబ్రవరి 5, 2019న జరుపుకుంది. ఈ సందర్భంగా ఓపెన్ హౌస్‌ని డా.పి.ఎస్.బి.ఆర్.జేమ్స్, మాజీ డైరెక్టర్, డా.ఆర్.జయకుమార్, సైంటిస్ట్ ఇన్‌ఛార్జ్, CMFRI సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. రామాంతపురం జిల్లా లోని స్కూళ్ళు కాలేజ్‌ల నుంచి 3000 మంది విద్యార్థులు అక్వేరియం, మ్యూజియంలను చూసేందుకు వచ్చారు. సముద్రంలోని వనరులను ఎలా కాపాడుకోవాలి, జీవ వైవిధ్యంలోని సమస్యలు, మెరికల్చర్ కార్యకలాపాల గురించి విద్యార్థులకు వీడియో ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన ఏర్పరచటం జరిగింది. సైంటిస్ట్‌లు, టెక్నికల్ సిబ్బంది, ఇన్‌స్టిట్యూట్ సిబ్బంది, మత్స్యకారుల ప్రయోజనంలో కేంద్రం చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.

ఈ కార్యక్రమం సందర్భంగా డా.జేమ్స్, దేశీయ సముద్రపు నాచు జెనెటిక్ మీద అధ్యయనం చేయడం, సిల్లాగో వంటి వ్యాపార రీత్యా లాభసాటియైన జీవుల హ్యాచరీ ఫార్మింగ్ టెక్నాలజీలను అభివృద్ధి చేయడం అవసరం ఉందన్న విషయాన్ని వివరించారు. ఈ సందర్భంగా డా.జేమ్స్ సముద్రపు ఆర్నమెంటల్ సీడ్ ఉత్పాదన మీద హ్యాండ్ బుక్, జెల్లీ సేఫ్ మీద ప్రాథమిక వైద్యం కోసం కిట్ ని విడుదల చేసారు.

